

# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం | 06 నవంబర్ | 2023 | పేజీలు: 10


## అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓటేయండిః గుంటకండ్ల సునీత



**సూర్యాపేట టౌన్ నవంబర్ 05 మనం న్యూస్:** నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పేదల సంక్షేమాన్ని చూసి ప్రజలు బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సతీమణి సునీత అన్నారు. ఆదివారం పట్టణంలోని 10, 12వ వార్డులలో ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశ పెడుతున్న పథకాలలో ప్రతి ఇంటికి ఏదోఒక సంక్షేమ పథకం అందుతుందని, రాష్ట్రం ఏర్పడకముందు గ్రామాలు, పట్టణాలు ఎలా ఉన్నాయో గుర్తించాలని, కోరారు. మిషన్ భగీరథతో ఇంటింటికి స్వచ్ఛమైన నీరును అందించి నీటి గోసను తీర్చింది బిఆర్ఎస్ పార్టీ అని పేర్కొన్నారు. గడపగడపకు వృద్ధులను ఆత్మీయంగా పలకరిస్తు, యువతకు దిశనిర్దేశం చేస్తు బిఆర్ఎస్ మ్యానిఫేస్టోను వివరిస్తు ముందుకుసాగారు. అనంతరం పిల్లల మర్రి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అభివృద్ధి ముసుగులో వందల కోట్లు కొల్లగొట్టిన మంత్రి

- ఉద్యమకారులు గేటు బయట... ద్రోహులు మంత్రి పక్కన
- 9 సం. ల అవినీతిపై మంత్రి జగదీష్‌రెడ్డి చర్చకు సిద్ధమా
- బహుజనులు రాజ్యాధికార దిశగా అడుగులు
- తెలంగాణ పోరాటంలో మమ్ములను చూసి ఎద్దేవా చేసిన వ్యక్తులకే పదవులు
- రాబోయే రోజుల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల నుండి మరికొందరు బిఎస్పీలోకి
- విలేకరుల సమావేశంలో బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్





**సూర్యాపేట నవంబర్ 05 మనం ప్రతినిధిః** గత 9న్నర సంవత్సరాల నుండి సూర్యాపేటను అభివృద్ధి చేశానని, గొప్పలు చెప్పుకునే మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తన బినామీ కాంట్రాక్టర్లతో రూ. వందల కోట్ల ప్రజా ధనాన్ని కొల్లగొట్టాలని బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్ విమర్శించారు.... ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని, ఆ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, ఉద్యమ నాయకుడు మాజీ కౌన్సిలర్ గండూరి రమేష్, తోపాటు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు ఇతర పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు, బహుజన్ సమాజ్‌వాది పార్టీలో వట్టె జానయ్య యాదవ్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... మంత్రి జగదీష్‌రెడ్డి ప్రలోభాలకు గురి చేసిన అక్రమకేసులు బనాయిస్తామంటు బెదిరింపులకు లెక్క చేయకుండా బహుజన వాదాన్ని బలోపేతం చేయడానికి ముందుకు రావడం జరిగిందని అన్నారు. మంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉద్యమంలో తనతోపాటు అడుగులు వేసిన సహచరులను ప్రాధాన్యత ఇవ్వకుండా ఇతరులను అందలమెక్కించారని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి సారి మంత్రి బరిలో దిగినపుడు కనీసం పోటీ చేయడానికి ఖర్చులకు లేకపోతే ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కం ఆర్థిక సాయం అందజేసి, గెలిపించిన విషయం మర్చిపోయారని గుర్తుచేశారు. పంక్షేమ పథకాలు, అభివృద్ధి పేరా మాటలు చెప్పి ఇంకేంతకామ మోసం చేస్తారని ప్రజలు అన్ని గమనిస్తు ఉన్నారని అన్నారు. ఇంటిగ్రేటేడ్ మార్కెట్ నిర్మాణం ద్వారా మార్కెట్ వ్యాపారులకు ఏలాంటి లాభంలేదని, మెడికల్ కళాశాల బ్లూప్రింట్‌ను మార్చి రూ. 500 కోట్లలో కేవలం రూ. 125 కోట్లుమాత్రమే ఖర్చు చేసిందినిజం కాదా. మిగిలిన సొమ్ముతో హైదారాబాద్‌లో ఫామ్ హౌజ్ నిర్మించుకు న్నారని పేర్కొన్నారు. అధికార బిఆర్ఎస్ పార్టీతో పాటు బిజెపి, కాంగ్రెస్‌లలోని ఆవర్గం, ఈ వర్గం నేతలు **మిగతా 2లో...**

## తెలంగాణలో కాంగ్రెస్ సానుకూల పవనాలు



- బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి
- కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**చింతలపాలెం/మేళ్ళచెర్వు,నవంబర్5,మనంన్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి అక్రమాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయని ఎంపీ ఉత్తమ్‌కువమార్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం చింతలపాలెం మండలం మల్లారెడ్డిగూడెం, మేళ్ళచెర్వు మండల కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ బూత్‌స్థాయి ముఖ్యకార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.... బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాల వల్లనే తెలంగాణలో కాంగ్రెస్‌కు సానుకూల పవనాలు వీస్తున్నాయని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని ముఖ్యనాయకులు, కార్యకర్తలు బూత్‌స్థాయిలో సమర్థవంతంగా పనిచేసి కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డి పోలీసులను అడ్డం పెట్టుకుని అవినీతి అక్రవమాలను ప్రశ్నించిన వారిపై దొంగకేసులు పెడుతున్నారని ప్రభుత్వ, ప్రైవేట్ భూములను తన అనుచరులతో కబ్జాలు చేయిస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం దోచుకున్నారని ఒక ఏకరం కూడా నీరుపారకుండానే మేడిగడ్డ ప్రాజెక్టు నెర్రలు బారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6గ్యారెంటీ పథకాలు కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలి

- అభ్యర్థుల తుది జాబితా ప్రకటన విషయంలో జాగ్రత్తగా ఉండాలి
- అభ్యర్థుల తుది జాబితా ఆధారంగానే బ్యాలెట్ పత్రాల ముద్రణ
- నల్గొండ జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్



**నల్గొండ నవంబర్ 5(మనం ప్రతినిధి):** జిల్లాలో అరు అసెంబ్లీ నియోజకవర్గాలకు జరుగనున్న ఎన్నికలలో నామినేషన్ ల ప్రక్రియలో నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ అభ్యర్థుల తుది జాబితా ప్రకటనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలు పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశమందిరంలో రిటర్నింగ్ అధికారులకు, సిబ్బందికి నామినేషన్‌లు పరిశీలన, ఉపసంహరణ, పోటీ చేస్తున్న అభ్యర్థుల తుది జాబితా తయారీ, పోస్టల్ బ్యాలెట్ గురించి తగు సూచనలు చేశారు. ఇప్పటి వరకు అందిన నామినేషన్ పత్రాలను ఎన్నికల కమిషన్ నిబంధనల ననుసరించి జాగ్రత్తగా ఈ నెల 13 న స్క్రూటినీ చేయాలని ఆదేశించారు. నామినేషన్ల పరిశీలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, ఎన్నికల సంఘం పేర్కొన్న నిబంధనల మేరకు పరిశీలన నిర్వహించాలని ఆదేశించారు. నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ అనంతరం పోటీలో నిలిచే తుది జాబితాను ఎలాంటి పొరపాట్లు లేకుండా తయారుచేయాలని దిశానిర్దేశనం చేశారు. అభ్యర్థులకు గుర్తులు కేటాయింపులో గుర్తింపు పొందిన పార్టీలు, రిజిస్టర్డ్ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలు ప్రకారం కేటాయించాలని అన్నారు. అభ్యర్థుల తుది జాబితా ఆధారంగానే బ్యాలెట్ పత్రాలు ముద్రణ జరుగుతుందని చెప్పారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో ఉన్న పి. ఓ., ఏ.పి. ఓ. మరియు ఓపిఓ లకు ఈ నెల 6, 7 తేదీలలో జరుగనున్న రెండవ విడత శిక్షణలో ఫారం 12ను అందచేసి పూర్తిగా అన్ని వివరాలతో నింపిన వాటిని సేకరించాలని అన్నారు. మూడవ విడత శిక్షణలో శిక్షణా కేంద్రంలోనే పోస్టల్ బ్యాలెట్ ఓటు నమోదు చేసుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నకిరేకల్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్, రిటర్నింగ్ అధికారులు రవి, చెన్నయ్య, శ్రీరాములు, దామోదర్, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్టీ సెల్ అధ్యక్షుడుగా రాజు నాయక్



**తిరుమలగిరి నవంబర్ 05 మనం న్యూస్:** మండల కేంద్రానికి చెందిన రాజు నాయక్‌ను కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడుగా నియమిస్తు ఆదివారం ఆ పార్టీ అధిష్టానం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, జిల్లాఅధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్‌లు గుర్తించి పార్టీ పట్ల అంకితబావంతో పని చేసిన తనకు పదవి బాధ్యతలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ గెలుపుకై కృషి చేస్తానని, నిబద్ధతో పని చేసి పార్టీలో గుర్తింపు తెచ్చుకుంటానన్నారు. అనతంతరం పలువురు రాజును శాలువతో సన్మానించి శుభకాంక్షలు తెలిపారు.

## బిఆర్ఎస్‌లోకి చేరికలు



**తిరులమలగిరి నవంబర్ 05 మనం న్యూస్:** అడ్డగూడూర్ మండలం జానకీ పురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆధ్వర్యంలో పట్టణంలోని క్యాంపు కార్యాయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీ కండువ కప్పి సాదనంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో చింత నరేష్, యాదగిరి, గణేశ్, శంకర్, సోమనర్సయ్య, దశరథ, దేవి ప్రసాద్, మహేష్, తిరులమలేష్, బాబు, వెంకటయ్య, వీరయ్య, నాగర్జున, సురేష్, జితేందర్, రాకేష్, సురేష్, పరుషరాములు, నవీన్, దీనేష్, తదితరులు ఉన్నారు.

## సిఎం కేసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నేరవేర్చలేదు: ప్రజాపంథా




**సూర్యాపేట టౌన్ నవంబర్ 05 మనం న్యూస్:** సిఎం కేసిఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీలను నేరవేర్చలేదని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోకినపల్లి వెంకటేశ్వర్రావు ఆరోపించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్‌లో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గోని మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక విధానాలకు సిఎం కేసిఆర్ నిత్యం తన మద్దతును ప్రకటిస్తు అండగా నిలిచారని, గడిచిన పది సంవత్సరాలుగా కే ంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తు ప్రజా సమస్యలను విస్మరించారని పేర్కొన్నారు. ప్రజా పంథా పార్టీ గత కొన్నెళ్లుగా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తు వస్తుందని, ఇక ముందు కూడా ప్రజలకు అండగా ఉంటు వారి సమస్యల పరిష్కారానికి శ్రమిస్తుందని, తమ పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా కొత్తపల్లి రేణుకను ప్రకటిస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రజా పంథా పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎర్ర అఖిల్, పేర్ల నాగయ్య, లక్ష్మయ్య, చంద్ర కళ, రాంజీ, వీరబాబు, నాగమ్మ, భవాని, గౌరమ్మ, పద్మ తదితరులు పాల్గోన్నారు.

# అభివృద్ధి ముసుగులో వందల కోట్లు కొల్లగొట్టిన మంత్రి

(మొదటి పేజి తరువాయి)

తనతో టచ్‌లో ఉన్నారని, రాబోయే రోజుల్లో బిఎస్పీ రావడం ఖాయమని జోస్యం చెప్పారు. కోట్ల రూపాయాలు, మంత్రి వెనుక ఉంటే లక్షల మంది బహుజనుల తనవెంట నడుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు వట్టె రేణుక, ధరావత్ నీలాబాయి, లింగానాయక్, సర్పంచ్ మల్లయ్య, బాణాల విజయ్, అంతటి రమేష్, కవిత, శ్రీను, ఎంపిటిసి ఇందిర, అక్బర్, చాంద్‌పాషా, సైదులు, అంజయ్య, శ్రీధర్, నారాయణ తదితరులు పాల్గోన్నారు.

**బిఆర్ఎస్ పార్టీలో గుర్తింపులేదు: పావని కృపాకర్**

అధికార బిఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పించకపోగ కనీసం ప్రజాప్రతినిధులను గుర్తించక పోవడంతో ఆ పార్టీలో ఇమడలేక బిఎస్పీలో చేరుతున్నట్లు 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ తెలిపారు. ప్రజా బలం లేని నాయకులకు పదవులు కట్టబెట్టడం ఆనవాయితిగా ఆ పార్టీలో మారిందని ఎద్దేవా చేశారు. తమ వార్డుకు చెందిన ఓ మహిళా టీచర్‌ను ఓ జడ్పీటిసి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పలుమార్లు మంత్రి దృష్టికి తీసుకోచ్చిన పెడచెవిన పెట్టాడని అన్నారు. దీంతో మంత్రికి మహిళలపట్ల ఏలాంటి గౌరవం ఉందో తెలుస్తుందని పేర్కోన్నారు. బహుజన బిడ్డ వట్టె జానయ్యకు మద్దతు తెలిపి గెలిపించుకుంటామని చెప్పారు.

**అన్నా అని వెంట తిరిగిన నాకే సున్నం పెట్టాడు: ఉద్యమకారుడు రమేష్**

2001 నుండి తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర ఏర్పాటు కొరకు మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డితో కలిసి పోరాటం చేసిన తనను వెంట తిప్పుకుని, మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉద్యమ కాలంలో పోరాటం చేసిన వారికి కనీసం గౌరవం ఇవ్వకుండా అగౌరవ పరిచిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. కౌన్సిలర్‌గా అధికార బిఆర్ఎస్ పార్టీలో ఉన్న నేను కౌన్సిల్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తే తనను తిరుగుబాటు దారుడని ముద్ర వేశారని, కొంతమంది నాయకుల చెప్పుడు మాటలు విని 2019లో కౌన్సిలర్‌గా పార్టీ నుండి బిఫామ్ ఇవ్వకుండా అవమానపరిచాడని, అంతేకాకుండా ఎలాగైనా తనను ఓడగొట్టాలని ఎన్ని నిర్భందాలు చేసిన వార్డు ప్రజలు గుండెల్లో పెట్టుకుని స్వతంత్ర్య అభ్యర్థిగా తన సతిమణి రాధికని గెలిపించి కౌన్సిల్‌కు పంపారని తెలిపారు. ప్రతిది డబ్బుతో కొనలేరనే విషయాన్ని మంత్రి గుర్తు పెట్టుకోవాలన్నారు. సూర్యాపేట అసెంబ్లీకి పోటి చేసేందుకు 50 సం. ల తర్వాత బిసి బిడ్డ జానయ్య యాదవ్‌కు బిఎస్పీ నుండి అవకాశం కల్పించిందని,రాజకీయాలకు కులమతాలకు అతీతంగా బిసిలంతా ఏకమై జానయ్య గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

**బిఎస్పీకి మద్దతు తెలిపిన టైలర్స్ అసోసియేషన్**

పట్టణంలోని టైలర్స్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కేంద్రంలోని జిఎస్వీ ఫంక్షన్‌హాలులో ఆదివారం సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్‌కు మద్దతు ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్ మాట్లాడుతూ టైలర్లు ఎదుర్కోం టున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని బహుజన బిడ్డగా తనను గెలిపిస్తే ప్రత్యేకంగా నిధులను కేటాయించి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఉత్తమ్‌కు రాజకీయ సన్యాసం తప్పదు

**– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**
**– బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ శ్రేణులు**





**హుజూర్‌నగర్, నవంబర్5, మనంన్యూస్:** ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇవే చివరి ఎన్నికలని ఈ ఎన్నికల్లో ఉత్తమ్‌కు రాజకీయ సన్యాసం తప్పదని ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు డా. గట్టు శ్రీకాంత్‌రెడ్డి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరి ఆదివారం హుజూర్‌నగర్‌లోని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కార్యాలయంలో తన శ్రేణులను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేర్పించారు. బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జ్ వేముల శేఖర్‌రెడ్డి, ముఖ్యనాయకులు ముసుకుల చంద్రారెడ్డి, మందా వెంకటేశ్వర్లు, అన్నెపంగు అబ్బాస్, గంధం సతీష్, చిత్తలూరి సోమయ్య, ముసంగి శ్రీను, విజయరెడ్డి, పులి నర్సింహ, బాబు, నాగేశ్వర్‌రావు, మల్లేశ్వరమ్మ, మర్యదాసు, ధనమూర్తి, గుండు శ్రీను, వారి అనుచరులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా గట్టు శ్రీకాంత్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాద్, డా. గట్టు శ్రీకాంత్‌రెడ్డిలు మాట్లాడుతూ.... హుజూర్‌నగర్‌లో నియోజకవర్గంలో నాలుగున్నర సంవత్సరాల పాలన కాలంలో గత 30సంవత్సరాల కాలంలో జరగని వేల కోట్ల రూపాలయ అభివృద్ధి జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని హుజూర్‌నగర్‌లో ఎమ్మెల్యే సైదిరెడ్డి 2వ విజయం సాధించడం ఖాయమన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీతిమాలిన దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని హుజూర్‌నగర్–కోదాడ ప్రజలు ఉత్తమ్ ఆది దంపతులకు రాజకీయ వీడ్కోలు పలికేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



**గరిడేపల్లి,నవంబర్5,మనంన్యూస్:** మండల పరిధిలోని మంగాపురం తండా గ్రామానికి చెందిన 40బీఆర్ఎస్ పార్టీ కుటుంబాలు ఆదివారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారందరికి కండువాలు కప్పిన అనంతరం మాట్లాడుతూ.... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని, కాంగ్రెస్ ఎన్నికల వ్యానిఫెస్టో పథకాలను ప్రజల్లోకి విస్తృత్తంగా తీసుకెళ్ళాలన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సందీప్, గుండు రామాంజి, శంభయ్య, పేరబోయిన వెంకటేశ్వర్లు, బత్తిని అంజయ్య, యలమంచ్చయ్య, నాగరాజు, ప్రసాద్, అశోక్, సతీష్; చిన్నసైదులు, నర్సింహ రావు, నాగరాజు, వెంకయ్య, అడవిరాములు, సైదులు, బానుప్రకాష్, నర్సింహరావు, చంద్రయ్య, అంజయ్య, సక్కు, వినయ్, గోపి, వెంకన్న, గురుస్వామి, రామయ్య, ఏడుకొండలు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌లో....** మున్సిపల్ పరిధిలోని 18వ వార్డుకు చెందిన 20కుటుంబాలు బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి బంటు సైదులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో షేక్. ఫరీద్, గుండు దశరథ, అలవాల సతీష్, శ్రీనివాస్, నర్సింహరావు, బాషా, జానీపాషా, సుధీర్, రమా, నలిని, లక్ష్మి, నాగమణి, యశ్విన్, రాము తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన తొండపు సతీష్‌కుమార్

**కోదాడ,నవంబర్ 05 మనం న్యూస్:** కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో మాజీ సర్పంచ్ టిడిపి రాష్ట్ర నాయకులు టిడిపి పార్టీకి రాజీనామా చేసి నల్లగొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.తొండం సతీష్ కుమార్ కు ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన తొండపు భాస్కరరావు రాజకీయ వారసత్వాన్ని సతీష్ కొనసాగిస్తున్నాడని అన్నారు. భవిష్యత్తులో మంచి నాయకుడిగా సతీష్ ఎదుగుతా డని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ దోపిడి అంతా ఇంతా లేదు అని అన్నారు. కాంగ్రెస్



ప్రభుత్వంలో 60 సంవత్సరాల క్రితం కట్టిన ప్రాజెక్టులు ఇంతవరకు చెక్కుచెదరలేదు కానీ కెసిఆర్ మూడు సంవత్సరాల క్రితం లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోతుందని కెసిఆర్ అవినీతికి ఇదే నిదర్శనం అని అన్నారు.మిషన్ భగీం ధ 40 వేల కోట్లతో ప్రాజెక్టు పెట్టి అన్ని ఇళ్లకు నీరు అందిస్తానని చెప్పి ఇంతవరకు నీరు ఇవ్వని ప్రభు త్వాన్ని తరిమికొట్టాలని అన్నారు. కాపుగల్లు పరిసర ప్రాంతాలలో ఉన్న మట్టి గుట్టలను అధికార పార్టీ నాయకులు కొల్లగొట్టారని అంతే కాకుండా గతంలో మట్టి 2500 పెడితే ఇల్లు కట్టుకునే యజమానికి దొరికేది కానీ ఇప్పుడు 1500 పెట్టిన మట్టి దొరకట్లే దని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనస భ్యులు వేనేపల్లి చందర్రావు,మాజీ డిసిసిబి చైర్మన్ పాండురంగారావు,ఎర్రవరం పిఎస్సిఎస్ చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు,చింతకుంట్ల లక్ష్మీనారాయణ, కౌండిన్య గౌడ సంఘ జాతీయ అధ్యక్షులు కెఎల్ఎన్ ప్రసాద్,వంగవీటి రామారావు,పారసీతయ్య,సాదినేని అప్పారావు,మల్లెల బ్రహ్మయ్య,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# BSP పార్టీకి భారీ షాక్

- బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన దీస్రా పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ఎర్ర కృష్ణ జాంబవ్ తోపాటు 500 కుటుంబాలు చేరిక
- దేవరకొండ ఖిల్లాపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం
- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్

**దేవరకొండ నవంబర్ 05 మనం న్యూస్:** దేవరకొండ ఖిల్లాపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం అని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో BSP పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ఎర్ర కృష్ణ జాంబవ్‌తోపాటు 500 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్ర మంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, వాడిత్య రమేష్,హన్మంత్ వెంకటేష్ గౌడ్, జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు TVN రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, మునికుంట్ల వెంకట్ రెడ్డి, నేనావత్ కళ్యాణ్ నాయక్, వేముల రాజు,తదితరులు ఉన్నారు.

# ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తాం

- కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి
- కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సంతోష్
- సంతోష్ ఆధ్వర్యంలో 60 కుటుంబాలు చేరిక

**అనంతగిరి నవంబర్ 5 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని టిపిసిసి ఉపాధ్యక్షురాలు కోదాడ కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు ఆదివారం మండల పరిధిలోని ఖానాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మద్రి సంతోష్ ముదిరాజ్ తన అనుచర వర్గంతో సుమారు అరవై కుటుంబాల కార్యకర్తలతో మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాజీ ఎమ్మెల్యే చందర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు వారందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టబోతున్న 6 గ్యారంటీ ల



హామీలతో ప్రజలు ఆకర్షితులు అవుతున్నారని అన్నారు కాంగ్రెస్ పార్టీ హయంలోనే అభివృద్ధి జరుగుతుందని బి ఆర్ ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం అని అన్నారు మద్రి సంతోష్ చేరికతో పార్టీ మండలంలో మరింత బలోపేతం అయిందని పేర్కొన్నారు. కోదాడలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని వారు పేర్కొన్నారు. అనంతరం మద్రి సంతోష్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లుగా తెలిపారు. నాతో పాటు పార్టీలో చేరెందుకు కదలి వచ్చిన గౌడ సంఘం మాజీ అధ్యక్షులు ఉయ్యాల కాశయ్య గౌడ్, గౌడ సంఘం సభ్యుల కు, ముదిరాజ్ కులస్తులకు, ఎస్సీ ఎస్టీ బీసీ సోదరులకు ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, జడ్పిటిసి కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు ముత్తవరపు పాండురంగారావు, మైబూజాని,పందిరి నాగిరెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, బుర్ర పుల్లారెడ్డి, కాటం రెడ్డి ప్రసాద్ రెడ్డి, కొండపల్లి వాసు,డేగ కొండయ్య, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, కనగాల వీరయ్య, గాదె వెంకన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కండువా కప్పుకున్న 12వ వార్డు యువకులు

**నాగార్జునసాగర్ నవంబర్ 5 మనం న్యూస్:** నందికొండ మున్సిపాలిటీ చైర్మన్ కర్ణ అనుష శరత్ రెడ్డి ఆధ్వర్యంలో 12వ వార్డు నుండి 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానంద రెడ్డి వీరికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాన్ని



ఉద్దేశించి కర్ణ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి చూసి యువకులు అందరూ మా వెంటే ఉన్నారని, జరగబోతున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి ఓటేసి యువకులు గెలిపిస్తారని, నోముల భగత్ అంటేనే అభివృద్ధి అని తెలిపారు.

# కాంగ్రెస్‌లో చేరిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు



**చిట్యాల, నవంబర్ 05 (మనం న్యూస్):** చిట్యాల పురపాలిక పరిధిలోని శివనేనిగూడెం కు చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, ఆ గ్రామ బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నూతి సైదులు ముదిరాజ్ ఆదివారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శివనేనిగూడెం కు చెందిన మహిళలు, అనుచరులతో కలిసి ఆయన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. వారికి వేముల వీరేశం కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నూతి రేణుక, రుద్రవరం లక్ష్మమ్మ, రుద్రవరం ప్రశాంతి, రుద్రవరం లక్ష్మమ్మ, రుద్రవరం జానకమ్మ, రుద్రవరం రాములు, రుద్రవరం సహదేవులు, రుద్రవరం రామచంద్రం, రుద్రవరం సైదులు, రుద్రవరం స్వామి, రుద్రవరం కృష్ణ, రుద్రవరం బాబు, రుద్రవరం వినయ్, రుద్రవరం మధు, శివరాత్రి ముత్తయ్య, దేవనక పాండు, ఎదగాని కన్నయ్య తదితరులు వారిలో ఉన్నారు.

# పోగుట్టుకున్న సెల్ ఫోన్‌లను అప్పగించిన పోలీసులు





**అడవిదేవులపల్లి, నవంబర్ 5, (మనం న్యూస్ ):** మండల పరిధిలో ని చింతచెట్టు తండకు చెందిన నేనావత్ స్వామి ,బంగారికుంటతండా కు చెందిన కారంతోథ్ హరి ల యొక్క సెల్ ఫోన్ లు ఎక్కడో పడిపోవడం తో వారు సెల్ఫోన్ పోయిందని మండల కేంద్రం లోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినారు.సీఈఐఆర్ ద్వారా రికవరి చేసి బాధితులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను గుర్తించి ఆదివారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్ లో వారికి అప్పగించడం జరిగిందని ఎస్ఐ హరిబాబు తెలిపారు. అలాగే ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకున్నట్టు అయితే వెంటనే పోలీస్ స్టేషన్కు వచ్చి మీ సెల్ ఫోన్ యొక్క ఐఎంఈ నెంబరు తో దరఖాస్తు ఇచ్చినట్లయితే వెంటనే మీ ఫోన్ను అతి త్వరలో గుర్తించి మీకు అందించడం జరుగుతుందని అడవిదేవులపల్లి ఎస్ఐ హరిబాబు తెలిపారు.

## ప్రజలకు అందుబాటులో దీవెన ఫౌండేషన్ చైర్మన్ ఋషిపాక వెంకటయ్య



**మునుగోడు నవంబర్ 5 (మనం న్యూస్)** మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి పోరాటం చేస్తానన్న ఋషిపాక వెంకటయ్య. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని అన్నారు ప్రజలు క్షేమంగా ఉండాలని ప్రతి గ్రామములో ఒక వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని ప్రతి మండలంలో ఒక డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తానని ప్రతి మండలంలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తానని అదేవిధంగా ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తానని ప్రజలకు అందుబాటులో ఉంటానని ఋషిపాక వెంకటయ్య గారు అన్నారు

## సునీతమ్మను గెలిపించుకోవాలని ప్రచారం



**గుండాల, నవంబర్,5,2023 మనం న్యూస్:** గుండాల, బి ఆర్ ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలంటే మండలంలోని తురకల షాపురం గ్రామంలో ఆదివారం రోజున బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు ప్రజలకు వివరిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వంలో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాయని తెలిపారు మరోసారి బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతకు ఓటు వేసి గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్ జక్కుల భిక్షమయ్య ఓడ పెల్లి వెంకన్న కునగళ్ల గణేష్ మచ్చ గిరి జక్కుల రాములు వంగూరి అనిల్ నాగరాజు లింగస్వామి బాబు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు భారీ షాక్



**చింతపల్లి నవంబర్ 5 (మనం న్యూస్):** చింతపల్లి మండలం, నెల్వ లపల్లి, తిరుమలాపురం గ్రామ పంచయతి నుంచి brs పార్టీ నుడి ,భారీ ఎత్తున యువకులు 100 మంది తదితరులు కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అవ్వడం జరిగింది. నేడు Brsకి రాజీనామా చేసి ఈ రోజు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ గారి సమక్షంలో, చింతపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆగిరేకుల నాగభూషణ్, గార్లపాటి వెంకటయ్య ఉపసర్పంచ్ పొలాగోని శారదా వినోద్ గౌడ్, మండల నాయకులు గజ్జల వెంకట్ రెడ్డి, నెల్వ లపల్లి గ్రామ శాఖ బండ్ల నాగయ్య గౌడ్ గారి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్వలపల్లి గ్రామం తిరుమల పురం గ్రామ నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొనడం జరిగింది.

# కులాల మధ్య చిచ్చు పెట్టి శవాలపై పేలాలు ఏరుకునే స్వార్థ నాయకులకు బుద్ధి చెప్పాలి

**- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్**

**- ప్రచారంలో పాల్గొన్న బొల్లం మల్లయ్య యాదవ్‌కు బ్రహ్మరథం పట్టిన ఆయా గ్రామల ప్రజలు**

**- కోదాడ నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమమే నా లక్ష్యం**

**- నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్న..అభివృద్ధి చేస్తున్న... నన్ను మరోసారి ఆశీర్వదించిఅసెంబ్లీకి పంపండి**

**- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్**





**అనంతగిరి నవంబర్ 5 (మనం న్యూస్)** పచ్చని నియోజకవర్గంలో చిచ్చుపట్టాలని చూస్తున్న వ్యక్తుల కు సరైన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని కోదాడ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం అనంతగిరి మండలంలోని కొత్తగూడెం, గొండ్రియాల, లక్కవరం క్రిష్టపురం మొగలయికోట,శాంతినగర్ గ్రామాలలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....కోదాడ ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ వల్లే జరిగింది. ఇకపై కూడా అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుంది అని ఆయన తెలిపారు.కంటి ముందు అభ్యర్థి ఇంటి ముందు అభివృద్ధి.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నేను. ఎప్పుడూ ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసమే పాటు పడుతున్నాను అని ఆయన తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రకటనలో మ్యానిఫెస్టో విడుదలలో ప్రచారంలో ఎట్టైతే ముందు ఉందో రేపు జరిగే ఎన్నికల్లో కూడా విజయం సాధించడంలో బిఆర్ఎస్ పార్టీ ముందుంటుంది అని అన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో చూసి ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అయింది అని తెలిపారు.కెసిఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు, రైతుబంధు, ఉచిత కరెంటు, ఆసరా పెన్షన్ వంటి సంక్షేమ పథకాల పేర్లు మార్చి కాంగ్రెస్ గ్యారెంటీల పేరుతో మోసం చేసే ప్రయత్నం చేస్తుంది అని తెలిపారు.అదే బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోకి, హామీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ గ్యారెంటీ అని ఆయన అన్నారు. వచ్చే ఐదేండ్లలో ప్రజల సంక్షేమం, అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేయబోతున్నదన్న బీఆర్ఎస్ మేనిఫెస్టో అని ఆయన తెలిపారు. తెలంగాణలో 93 లక్షల పైగా కుటుంబాలకు కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికి ధీమా పథకం 5 లక్షల బీమా ఇవ్వడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. తెలంగాణ అన్నపూర్ణ పథకం' పేరుతో... తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుంది అని ఆయన అన్నారు.ఆసరా పెన్షన్ రూ.2016 నుండి రూ.5016 పెంపు అధికారం లోకి మొదటి సంవత్సరం 3016 చేసి 5 సంవత్సరాల్లో 5016 చేయడం జరుగుతుంది అని తెలిపారు. వికలాంగుల పెన్షన్ రూ.4016 నుండి రూ.6016 పెంపు,రైతు బంధు పథకం ఎకరానికి రూ.10,000 నుండి రూ.16,000 వేలకు పెంపు, మొదటి సంవత్సరం ఎకరానికి రూ.12,000 చొప్పున ఇచ్చి పెంచుతూ రూ.16,000 ఇవ్వడం జరుగుతుంది. సౌభాగ్య లక్ష్మీ పథకం అర్హులైన ప్రతి మహిళకు రూ.3,016లు భృతి, ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.అర్హులైన వారికి రూ.400లకే గ్యాసి సిలిండర్,అక్రిడేషన్ కార్డున్న ప్రతి జర్నలిస్ట్ కుటుంబానికి రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుంది అని ఆయన అన్నారు.ఆరోగ్య లక్ష్మీ పెంపు ఆరోగ్య లక్ష్మీ రూ.15లక్షలకు పెంచడం జరుగుతుంది అని ఆయన అన్నారు.బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం,దళిత బంధు కొనసాగింపు జరుగుతుంది అని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రం లేదు అని అన్నారు.ప్రజల కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధి వదిలేసి కాంగ్రెస్ మాటలు ప్రజలు నమ్మరు అని తెలిపారు.25 రోజుల తర్వాత అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ అని వారు తెలిపారు.గత తొమ్మిదిన్నరేళ్లుగా ప్రజలతో ఉన్నాం అని ఆయన అన్నారు. అనంతరం గ్రామంలోని వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గింజుపల్లి రమేష్, గ్రామ సర్పంచులు లీలావతి బాబురావు, శిరీష కోటేశ్వరావు, జానకమ్మ, ఎంపీటీసీ కృష్ణవేణి హరీష్, సొసైటీ చైర్మన్ ఉషారాణి హనుమంతరావు, సమన్వయ కమిటీ సభ్యులు వేనేపల్లి వెంకటయ్య, మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, వెంకటయ్య, వల్లూరు రాంరెడ్డి, వాడ కొప్పుల సైదులు, కొండలరావు, సీతారాం రెడ్డి, లకారం వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మాగి యాకోబు, వెంకటప్పయ్య, వివిధ గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే కార్మికుల అభివృద్ధి తథ్యం

**- బీఆర్‌టియూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణయ్య**



**చింతపల్లి నవంబర్ 5 (, మనం న్యూస్):** సీఎం కేసీఆర్‌తోనే కార్మికుల సంక్షేమ అభివృద్ధి సాధ్యమవుతుందని బిఆర్‌టియూ వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్లపల్లి కృష్ణయ్య అన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గొడకొండ్ల రిజర్వాయర్లో కార్మికులతో ఆదివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ....... కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉండి సీఎం కేసీఆర్ ప్రభుత్వం జీవో నెంబర్ 14 & 60 వేతనాల పెరగడానికి కృషి చేయడం అమోఘం అన్నారు. బి ఆర్ టి యూ యు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్, ప్రధాన కార్యదర్శి నారాయణ తో పాటు దేవరకొండ శాసనసభ్యులు రామవత్ రవీంద్ర కుమార్, గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో నల్లగొండ జిల్లా బిఆర్టియు వర్కింగ్ ప్రెసిడెంట్ మైనం కొండల్, జిల్లా నాయకులు కోడిదూటి జంగయ్య, ఆరె కంటి జంగయ్య, రాజీవ్, శ్రీనివాస్ వెంకటేష్, దావలయ్య, జంగమ్మ కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యుత్తు కార్మికుల ఆత్మీయ సమ్మేళనం

**– కోదాడలో రెండవసారి గులాబీ జెండా ఎగరవేయాలని ఏకగ్రీవ తీర్మానం:ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



**కోదాడ,నవంబర్ 05 మనం న్యూస్:** రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ పనిచేస్తున్నదని, సీఎం కేసీఆర్ పాలనలో కార్మికులు, కర్షకులు, చేతివృత్తుల వారి జీవితాల్లో వెలుగులు నిండాయని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని ప్రైవేట్ విద్యుత్ వర్కర్స్ యూనియన్ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ కి మద్దతుగా ప్రైవేట్ విద్యుత్ కార్మికులు రెండోసారి కోదాడ గడ్డ పైన గులాబీ జెండా ఎగరేయాలని తీర్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ......, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కార్మికులకు బీమా సౌకర్యంతో పాటు ఇతర సంక్షేమ పథకాలన్నీ వర్తించేలా కృషి చేశామన్నారు. అతి తక్కువ కాలంలో అని రంగాల్లో అభివృద్ధి సాధించడం తో పాటు కార్మికులను సైతం కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారి ఆత్మ గౌరవాన్ని మరింత పెంచుతున్నామన్నారు. 2014కు ముందు కార్మికులు పనిచేసేందుకు కూడా పనిదొరికేది కాదని, ఇప్పుడు ఎక్కడ చూసినా పచ్చని పంటలు, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు అభివృద్ధి చెంది కార్మికులకు ఉపాధి దొరుకుతున్నదన్నారు.కాంగ్రెస్ చెప్పే మాటలు వింటే మళ్లీ పదేండ్లు వెనకకు పోయి కరువు విలయతాండవం చేస్తున్నదన్నారు. కార్మికులు, కర్షకులు ఇతర పార్టీలకు ఓటు వేయకుండా ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బీఆర్ఎస్‌కు ఓటు వేసి కోదాడ నియోజకవర్గంలో భారీ మెజార్టీని ఇవ్వాలని కోరారు.నిరంతర విద్యుత్, పుష్కలమైన నీరు లభిస్తున్న తెలంగాణ పరిశ్రమల ఏర్పాటుకు స్వర్గధామంగా నిలిచిందన్నారు. దీంతో పెద్దపెద్ద వ్యాపార సమస్యల సైతం తెలంగాణలో పెట్టుబడులకు ముందుకు వస్తున్నాయన్నారు. రాబోయే రోజుల్లో కోదాడకు పారిశ్రామిక హబ్ గా తీర్చి దిద్దడమే తన లక్ష్యమని అన్నారు.తద్వారా పదివేల మంది స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే సంకల్పంగా ముందుకు వెళ్తానన్నారు. గతంలో కోదాడలో వ్యాపారాలు చేసుకోవాలంటే ఇటువంటి పరిస్థితులు ఉండేవో ఒక్కసారి ప్రజలు గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల సందర్భంగా కార్మికులు ఇచ్చిన మద్దతు తన మీద బాధ్యత పెంచిదన్న ఎమ్మెల్యే,నాపై కార్మిక సోదరులు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజవర్గ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం: సంకినేని



**సూర్యాపేట టౌన్ నవంబ ర్ 05 మనం న్యూస్:** సూర్యాపేట నియోజకవర్గం అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్రావు అన్నారు. ఆదివారం చివ్వెంల మండలం పరిధిలోని పలు గ్రామాలలో ఇంటింటికి బిజెపి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రోజురోజుకు బిజెపి పై ప్రజల్లో మద్దతు పెరుగుతుందని, బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని, మంత్రి అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూమ్‌లను పంపిణి చేయలేక పోయారని, ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకే చెందుతున్నాయని, అర్హత ఉన్న నిజమైన లబ్ధిదారులకు ఆ ఫలాలు అందడంలేదని విమర్శించారు. రాష్ట్రంలో సిఎం కేసిఆర్‌కు ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలు, సంక్షేమం గుర్తుకు వస్తాయన్నారు. రాష్ట్రంలో ఏ వర్గం సంతోషంగా లేదని, కేసిఆర్ ప్రభుత్వాన్ని ఊడగొట్టడానికి ప్రజలంతా కంకణ బద్దులుగా ఉన్నారని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తుందని, ప్రధాని మోడీ పేదల సంక్షేమం, సాధికారత కొరకు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే రైతులకు ప్రధానమంత్రి భారతీయ జన ఉర్వరిక్ పారి మోజన అనే పథకం ద్వారా ఎకరాకు రెండు బస్తాల కాంప్లెక్స్ ఎరువులు, రెండు బస్తాల యూరియాను ఉచితంగా అందజేస్తుందన్నారు. చివ్వెంల, ఆత్మకూర్ ఎస్ మండలాలు, సూర్యాపేట పట్టణంలోని 14వ వార్డు కు చెందిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు సంకినేని సమక్షంలో బిజెపి కండువ కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీబీనగర్ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి షాక్



**– కుంభం సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన గొల్లగూడెం, రావిపహాడ్ గ్రామ సర్పంచులు**

**బీబీనగర్: నవంబర్6, (మనం న్యూస్) :** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు, పీఏసీఎస్ డైరెక్టర్, పార్టీ గ్రామశాఖ అధక్షుడు, వార్డు సభ్యులు హస్తం తీర్థం పుచ్చుకొని పైళ్ల శేఖర్ రెడ్డికి షాక్ ఇచ్చారు. మండలంలోని రావిపహాడ్ గ్రామ సర్పంచ్ ఆవుర్ల పద్మ శ్రీశైలం, గొల్లగూడెం సర్పంచ్ గుండెబోయిన రమేష్ యాదవ్, బానోతు మదన్ నాయక్, గ్రామశాఖ అధ్యక్షుడు ఆవుర్ల రమేష్, వార్డు సభ్యులు కొత్త జ్యోతి, కొసాని బాలయ్యలతో పాటు 30 మంది పార్టీ సీనియర్ నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుంభం గెలుపుకై తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సతిరెడ్డి, ఎంపీటీసీ జిట్ట రజిత అమరెందర్ రెడ్డి, నాయకులు మందడి వెంకట్ రెడ్డి, శెట్టి రాములు యాదవ్, పర్వతం కుమార్, కొసాని సాయి, గజ్జి సాయి తదితరులు పాల్గొన్నారు.

## కుంభం గెలుపుకై యాదాద్రికి పాదయాత్రగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు




**బీబీనగర్: నవంబర్5, (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ మండలంలోని రుద్రవెల్లి గ్రామం నుంచి యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్దకు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో 50 మంది కార్యకర్తలు ఆదివారం పాదయాత్రగా తరలివెళ్లారు. మండల కేంద్రంలో పార్టీ జిల్లా నాయకుడు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ గెలుపుకై పాదయాత్ర చేయడం అభినందనీయమన్నారు. భువనగిరిలో ఈ సారి కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని వారు అన్నారు. సమిష్టి కృషితో కసిగా పనిచేసి కుంభంని గెలిపించుకుంటామన్నారు.

## మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా నూనె సురేష్ బరిలో

6



**మనం న్యూస్ నాంపల్లి:** మలిదశ తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడు, యువ న్యాయవాది నూనె సురేష్ మునుగోడు నియోజకవర్గం విద్యార్థుల రాజకీయ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటున్నారు. ఈ సందర్భంగా లిమునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నూనె సురేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు నిర్వహించటం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత PDSU నల్లగొండ జిల్లా అధ్యక్షుడుగా, రాష్ట్ర కార్యదర్శిగా విద్యారంగం సమస్యలు పరిష్కారం కోసం, నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం అనేక సార్లు మంత్రులు ఎమ్మెల్యేలు ఇంటి ముట్టడులు,ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమం లో పాల్గోనటం జరిగిందన్నారు. గత దశాబ్ద కాలంగా అనేక విద్యార్థి, నిరుద్యోగ, ప్రజా పోరాటాలు నిర్వహించటం జరిగిందన్నారు. సామాన్య కూలీ కుటుంబం లో పుట్టి, డిగ్రీ, న్యాయవాద ఉన్నత విద్యను అభ్యసించి, సమాజ మార్పు కోసం ప్రజలను చైతన్యం చేయటం జరిగిందన్నారు. ఉచిత విద్య వైద్యం కల్పించటం కోసం, అమరవీరుల స్ఫూర్తితో పని చేస్తూ, ప్రస్తుతం జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా విద్యార్థుల రాజకీయ పార్టీ తరుపున పోటీ చేస్తున్నాను. నిరుద్యో గుల గుర్తు క్రికెట్ బ్యాట్ గుర్తును ప్రజలు,యువత నిరుద్యోగులు విద్యావంతులు మేధావులు గుర్తించుకొని ఆశీర్వదించాలని వారు అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**నడిగుడెం నవంబర్ 05 మనం న్యూస్:** మండల కేంద్రానికి చెందిన చిలుకురు శ్రీనివాస చారీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడంతో, మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ బోళ్ల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుండు శ్రీనివాస్, నాయకులు శ్రీను, మల్లేష్, సుదీర్, లింగరాజు, విజయరామరావు, మల్లికార్జున్, విజయ్, నాగరాజు, శివకృష్ణ, తదితరులు పాల్గోన్నారు.

## నియామక పత్రం అందజేత



**దామరచర్ల నవంబర్ 05(మనం న్యూస్ ):** మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి గారి ఆధ్వర్యంలో,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్గా దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ధీరావత్ నెహ్రూ నాయక్ Ex mptcగారికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ గారు నియామక పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, కళ్లే పల్లి సర్పంచ్ జనార్ధన్, మాజీ సర్పంచ్ లింగ నాయక్, OBC cell అధ్యక్షులు బత్తులశ్రీనివాస్, NSUI అధ్యక్షుడు దినేష్ నాయక్, టపస్ బాలు, తిరుపతిరావు, హుస్సేన్, శ్యామ్ పాల్గొన్నారు.

## పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తునారనే బీఆర్ఎస్ నుండి సస్పెండ్

**సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 05, మనం న్యూస్ :** మండల ఎంపిపి గుత్త ఉమాదేవి, ఆమె భర్త ప్రేమ్‌చందర్‌లు బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున బిఆర్ఎస్ పార్టీ నుండి ఆరు సంవత్సరాల పాటు సస్పెండ్ చేస్తున్నట్లు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి సస్పెండ్ పత్రాన్ని పంపినట్లు తెలిపారు.

## బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు



**దామరచర్ల నవంబర్ 05 (మనం న్యూస్):** మిర్యాలగూడ పట్టణంతో పాటు, పలు గ్రామాల నుంచి బిఆర్ఎస్ లోకి భారీగా వచ్చి చేరుతున్నారు. వివిధ రాజీకియ పార్టీలు కాంగ్రెస్, సీపిఎం, బీజేపీలకు చెందిన 450 మంది బీఆర్ఎస్ లోకి మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గారి సమక్షంలో ఆదివారం చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు గారు మాట్లాడుతూ ఆయా ప్రాంతాల్లో సమన్వయంతో బిఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.పార్టీలో చేరిన వారికి సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత కల్పించి, సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కేసిఆర్ ప్రభుత్యం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఅర్ఎస్ లో స్వచ్ఛందంగా చేరుతుండటం పట్ల సంతోషంగా ఉందన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికలో కారు గుర్తుకు ఓటేసి, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## చిరుమర్తి గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం నిర్వహించిన కొలను సునిత వెంకటేష్



**చిట్యాల, నవంబర్ 05(మనం న్యూస్ ):** చిట్యాల మండలం ఎంపిపి కొలను సునితవెంకటెష్ ఆధ్వర్యంలో పెరెపెల్లి గ్రామంలో పలు దేవాలయాల్లో వచ్చే తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో నకిరేకల్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అధిక మెజార్టీతో గెలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం చిరుమర్తి లింగయ్య గెలుపు కొరకు ఇంటి ఇంటి ప్రచారాన్ని నిర్వహించి, కారు గుర్తుకు ఓటు వేసి చిరుమర్తిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొలను సతీష్, గ్రామ ఉపసర్పంచ్ అనగంటి కిరణ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శివ ప్రధాన కార్యదర్శి, వార్డు సభ్యులు కొ ఆప్షన్ సభ్యులు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దెవాలయ డైరక్టర్లు పార్టీ నాయకులు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# అసమర్ధ ఎమ్మెల్యేతో అభివృద్ధి శూన్యం

### – బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి






**భువనగిరి, నవంబర్ 5 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గంలో గత పది సంవత్సరాల నుంచి శాసన సభ్యులుగా కొనసాగుతున్న పైళ్ల శేఖర్ రెడ్డి అసమర్థత వల్ల భువనగిరి అసెంబ్లీలో అభివృద్ధి శూన్యమని బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం భువనగిరి పట్టణంలో పలు వార్డులో ఆయన పాదయాత్ర ద్వారా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ పైళ్ళ శేఖర్ రెడ్డి అసమర్థత వల్ల భువనగిరి అసెంబ్లీ అభివృద్ధి కుంటుపడిందని హైదరాబాద్ కు కూత వేటు దూరంలో ఉండి ఎంతో అభివృద్ధి సాధించాల్సిన భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక యువత మూసి కాలుష్యంతో గ్రామీణ జనతా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒక డిగ్రీ కళాశాల లేకపోవడం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందాల్సిన భువనగిరిలో ఐటీ మరియు ఇతర పరిశ్రమలు రాకపోవడం, పదేళ్లుగా శేఖర్ రెడ్డి ప్రజా సమస్యలపై మౌనం వహించడమేనని అన్నారు. భువనగిరి ప్రజలు తమ ఓటు ద్వారా ఒక అవకాశం ఇస్తే అభివృద్ధికి అడ్రస్ గా బోనగిరిని మారుస్తానని నారాయణ రెడ్డి హామీ ఇచ్చారు. బిజెపి పార్టీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డిని శాసనసభ్యుడిగా గెలిపిస్తే చేయబోయే పనులను వివరిస్తూ ప్రచురించిన కరపత్రాలను బిజెపి కార్యకర్తలు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తారక రామ నగర్లో భాను అధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు బిజెపి పార్టీలో చేరగా వారికి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. పార్టీలో చేరిన వారు శివకుమార్, వెంకటేష్, ప్రభాకర్, సంపత్, గణేష్, చంద్, నవీన్, స్వప్న, మహేష్, గణేష్, ఉదయ్, శ్రీను, నరేష్, సాయికుమార్, రవితేజ, వినోద్, శ్రీకాంత్, వెంకటేష్, వెంకటేశ్వర్లు, కార్తీక్, మహేష్, బబ్లూ, సాయి, దయాకర్, శంకరయ్యలు చేరారు. వీరితో పాటుగా ఈ కార్యక్రమంలో బి జె పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పాద రాజు ఉమాశంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, విజయ్ భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పంచేద్దుల బలరాం, కౌన్సిలర్ రత్నపురం బలరాం, కవితా నర్సింహ చారి, విజయ్ కుమార్, బొర్రా రాకేష్, బిజెవైఎం నాయకులు పట్నం కపిల్, పుల్ల శివ, జిల్లా నాయకులు కోళ్ల బిక్షపతి, రాత్నపురం శ్రీశైలం, అడ్వకేట్ విజయ్ భాస్కర్ రెడ్డి, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు లావణ్య, వైజయంతి, ఉడుత భాస్కర, కానుకుంట్ల రమేష్, పోతంశెట్టి సుధాకర్, ముత్తు నగేష్, శివ, మహేష్, ఆకుతోట రామకృష్ణ, సత్యవతి, కిషన్ జీ, కృష్ణ చారి, రామకృష్ణ, ఉషా కిరణ్, ఉపేందర్, కోల్లోజు సతీష్, సంతోష్, దిలీప్, వేణుమాధవ్, శ్రీను, రవీందర్, కిరణ్, శ్రీకాంత్, రాజు, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం





### – గూడెం, తండాలను గ్రామపంచాయితీలుగా చేశాం
### – ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**హుజూర్‌నగర్,నవంబర్5,మనంన్యూస్:** గిరిజనులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యాయాదవ్ అన్నారు. పట్టణంలోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం గిరిజన ఆత్మీ సమ్మెళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.... గిరిజనులను ఓటు బ్యాంక్‌గా వాడుకున్న రాజకీయ పార్టీలకు గుణపాఠం చెప్పాలని గూడెంలను, తండాను గ్రామపంచాయితీలుగా మార్చి గిరిజనులకు స్వతంత్ర పాలన హక్కును కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నారు. తండాల్లో నూతన గ్రామపంచాయితీ భవనాలు, నియోజకవర్గ కేంద్రంలో గిరిజన బంజార్ భవన్, మఠంపల్లి రైల్వేస్టేషన్‌కు గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీ సంత్ సేవాలాల్ పేరును పెట్టుకున్నామన్నారు. గిరిజనులకు హైదరాబాద్‌లో బంజార భవన్, 10శాతం రిజర్వేషన్ అమలు, పొడు భూములకు పట్టాలు కల్పించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వం దే అన్నారు. బీఆర్ఎస్‌తో గిరిజనులకు న్యాయం జరుగుతుందని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి గిరిజనులు అండగా ఉండాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌ను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి కొండనాయక్, జెడ్పీటీసీ బానోత్ జగన్‌నాయక్, గిరిజన సంఘం నాయకులు డా. రమణనాయక్, డా. గట్టు శ్రీకాంత్‌రెడ్డి, నగేష్‌రాథోడ్, ధరావత్ నవీన్‌నాయక్, భూక్య చంద్రమౌళి, వెంకటేశ్వ ర్‌నాయక్, గుగులోత్ కృష్ణనాయక్, రవీందర్‌నా యక్, మోహన్‌రావునాయక్; మణికంఠ, బాబునాయక్, భాషానాయక్, బాలాజీనాయక్, తులస్యానాయక్, నగేష్‌నాయక్, లాలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపుకు సైనికుల్లా పనిచేయాలి



### – ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్,నవంబర్5,మనంన్యూస్:** కాంగ్రెస్ పార్టీ గెలుపు యువజన కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పనిచేయాలని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఎంపీ ఉత్తమ్ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ కార్యదర్శులకు నియామక పత్రాలందజేశారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శిగా ఆకుల నరేందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బత్తిని వీరబాబు, ఉపాధ్యక్షుడిగా గంధం గుర్వయ్య, యరగాని సతీష్‌లను నియమించి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్, ఐఎన్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, ఈడుగంటి సుబ్బారావు, యరగాని భిక్షం, గడ్డం నాగయ్య, నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కెసిఆర్ అంటేనే భరోసా

**- అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట**
**- బీఆర్ఎస్‌లో భారీ చేరికలు డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**



**యాదగిరిగుట్ట, నవంబర్ 5 (మనం న్యూస్)** కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమయ్యాయని అభివృద్ధి సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉన్నదని ప్రజలు కేసీఆర్ మాట అంటేనే భరోసాగా భావిస్తారని టేస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో యాదగిరిగుట్ట మండలం సాదివెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు, గుండాల మండలం కొమ్మాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు, తుమ్మల రామారం మండలం కేకే తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఎలా ఉండేదని ముఖ్యమంత్రిగా కేసీఆర్ అయ్యాక తెలంగాణ ఎలా అయ్యింది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రైతులకు రైతుబంధు, రైతు బీమా, నాణ్యమైన ఎరువులు 24 గంటల విద్యుత్తు తో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి రైతును రాజులు చేస్తున్నారని అన్నారు. మహిళలకు మరి ఏ రాష్ట్రంలో లేనంత అభివృద్ధి సంక్షేమాలు అందుతున్నాయని అన్నారు ముచ్చటగా మూడవసారి అధికారంలోకి వస్తే ఆసరా పెన్షన్లు 5016 కేసీఆర్ బీమా ఐదు లక్షలు, అన్నపూర్ణ పథకం కింద సన్న బియ్యం, సౌభాగ్య లక్ష్మీ పథకం కోసం ప్రతి ఒక్క మహిళకు 3000 రూపాయలు నెలసరి బృతి, కెసిఆర్ ఆరోగ్య రక్ష 15 లక్షల రూపాయలు, పెంపు గ్యాస్ సిలిండర్ ధర 400కే వంట గ్యాస్ ,రైతుబంధు సాయం 16 వేల రూపాయలు పెంపు, దివ్యాంగుల పెన్షన్ 6016లకు పెంపు, మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు, అగ్రవర్ణ పేదలకు రెసిడెన్సి స్కూల్ లు, అసైన్డ్ భూములపై ఆంక్షలు ఎత్తివేత లాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని వీటిని అమలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కర్రే వెంకటయ్య, వెల్లి సర్పంచ్ మీసా సత్యలక్ష్మి రాజు, గ్రామ శాక అధ్యక్షుడు కాకర్ల శ్రీను , జిల్లా నాయకులు వంటేరు సురేష్ రెడ్డి, దిగ కృష్ణ మందడి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు



**వలిగొండ, నవంబర్ 5 (మనం న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చింతకాయల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కొండ ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బండి మహేష్, సంఘం సభ్యులు కొండ కిష్టయ్య, కొండ స్వామి, బండి బుచ్చయ్య, కొండ లింగస్వామి, కొండ నరసింహ, కొండ శివశంకర్, చింతకాయల శ్రీకాంత్, బండి నరేష్, శ్రీధర్, మహేష్, రాఘవేందర్ అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కోశాధికారి మీసాల మహేష్, బంగారి బుచ్చయ్య బంగారి రాజు, మీసాల నరేష్ బిజెపి పార్టీ నుండి సీనియర్ నాయకులు అవిశెట్టి లింగస్వామి తదితరులు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరి పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైళ్ల శేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి సర్పంచ్ మీసాల శేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు గుండు స్వామి, ప్రధాన కార్యదర్శి మీసాల యాదయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మధుసూదన్, మాజీ సర్పంచ్ నాగేల్లి నరసింహస్వామి, గంధమల్ల బాలయ్య, గంధ మల్ల శ్రీను, గూడూరు రామ్ రెడ్డి, మీసాల గోపాల్, మీసాల నరసింహ, యూత్ అధ్యక్షులు మీసాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గాదరి కిశోర్ కుమార్ హ్యాట్రిక్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం మోత్కూర్ బీఆర్ఎస్ నాయకులు



**మనం మోత్కూర్:** తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా మూడోసారి గెలుపుతో హ్యాట్రిక్ విజయం సాధించాలని కోరుతూ ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని 9 వార్డు లో బి. ఆర్.ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ, నియోజక వర్గంలో డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ అభివృద్ధిని తెలియపరుస్తూ కిశోర్ కుమార్ కు హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా సభ్యులు జంగ శ్రీను, గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్య గిరి,వార్డు కన్వీనర్ అవిశెట్టి స్వామి,బి.ఆర్.ఎస్ కార్మిక విభాగం మోత్కూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ సతీశ్, బి. ఆర్ . ఎస్ యూత్ నాయకులు పురుగుల రమేష్,జంగ నర్సయ్య,పిట్టల బాలయ్య, నిలిగొండ సైదులు, అన్నందాసు రామలింగం,మన్నే రాజు, వడకాల యాదగిరి,కోమటి లింగయ్య, గోషెట్టి రఘు, చిలకమర్రి రాములు,పంగ యాదగిరి,నిమ్మల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు..!



**మిర్యాలగూడ నవంబర్ 05 (మనం న్యూస్):** మిర్యాలగూడ పట్టణంతో పాటు పలు గ్రామాలకు చెందిన ఇతర పార్టీ నేతలు, కార్యకర్తలు పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ లో చేరగా వారికి ఎమ్మెల్యే కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయా ప్రాంతాల్లో సమన్వయంతో బిఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారికి సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత కల్పించి, సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కేసిఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఅర్ఎస్ లో స్వచ్ఛందంగా చేరుతుండటం పట్ల సంతోషంగా ఉందన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికలో కారు గుర్తుకు ఓటేసి, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, పార్టీ పట్టణ అధ్యక్షులు తిరునగర్ భార్గవ్, మండల అధ్యక్షులు సైదులు యాదవ్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి నిత్యవసర సరుకుల అందజేత



**బీబీనగర్: నవంబర్5, (మనం న్యూస్):** మండల కేంద్రానికి చెందిన ఆకారపు శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబ పెద్దను కోల్పోయి ఇబ్బందులను ఎదుర్కొంటున్న శ్రీనివాస్ కుటుంబ సభ్యుల సమస్యను బీఆర్ఎస్ నాయకుడు బొర్ర వెంకట్ రెడ్డి పింగల్ అన్న సేవాదల్ అద్యక్షుడు ఎండీ .మోయిన్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే స్పందించి పింగల్ అన్న సేవాదల్ ఆధ్వర్యంలో ఆదివారం నిత్యవసర సరుకులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పింగల్ అన్న సేవాదల్ గౌరవ అద్యక్షుడు కాసుల రఘునందన్ గౌడ్ , తుమ్మల నరసింహ రెడ్డి ,ఎలుగల నరేందర్ , బింగి చంద్రశేకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

**- బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరిన కాంగ్రెస్ శ్రేణులు**



**భువనగిరి, నవంబర్ 5 (మనంన్యూస్):** భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి, చందుపట్ల గ్రామ మాజీ సర్పంచ్ చిన్నం శ్రీనివాస్ మరియు వారి అనుచరగణం సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీ సభ్యులు భువనగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్నానని కేసీఆర్ సంక్షేమ పథకాలు, పైళ్ల శేఖర్ రెడ్డి చేసిన అభివృద్దే తనను బిఆర్ఎస్ పార్టీ వైపు నడిపించిందని, శేఖరన్న గెలుపుకు అహర్నిశలు కష్టపడుతామని వారు అన్నారు. అలాగే భువనగిరి పట్టణంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మూడవసారి కూడా పైళ్ల శేఖర్‌రెడ్డినే భువనగిరి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటేనే భవిష్యత్తు బాగుంటుందనే విశ్వాసంతో 21,22,31 వార్డుల నుండి 100 మంది కాంగ్రెస్ పార్టీ సభ్యులు భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కోమటిరెడ్డి సమక్షంలో సింగం లక్ష్మి నారాయణ చేరిక



**నల్గొండ నవంబర్ 5 (మనం న్యూస్):** నల్గొండ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపినర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో 100 మంది బి.ఆర్.ఎస్ కార్యకర్తలు జాయిన్ అయ్యారు బిఆర్ఎస్ర్టీ నాయకులు అరాచకాలు భూకబ్జాలు భరించలేక పార్టీ విదినమ్మన్నారు సింగం లక్ష్మి నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించి 6 గ్యారంటీ పథకాల పై ఆకర్షతులై రాహుల్ గాంధీ బీసీ కుల గణన చేస్తాం అని ప్రకటించడం చట్ట సభలలో బీసీ బిల్లు పెట్టి రిజర్వేషన్ లు ఈసాతం అని ప్రకటించడం తో కోమటిరెడ్డి పై నమ్మకం రాహు సోనియా గాంధీ ల పై విశ్వసం తో చేరుతున్నట్టు తెలిపారు 30 తారీకు న జరిగే ఎన్ని కాలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలాన్నారు తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ఋణం తీర్చుకోవాలన్నారు ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సైదులు మాజీ వార్డ్ మెంబెర్ గంటె కంపు లింగయ్య, కొత్త యాదయ్య, రుద్రాక్షి నాగేష్, చిత్రం విజయ్, కడారి వెంకన్న, కడారి వంశీ కడారి స్వామి,అంబటి శివ, రొయ్య రాంబాబు, వంపు సైదులు,కందుల శంకర్,బొమ్మరబోయిన మారయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నియామకం



**దామరచర్ల నవంబర్ 05 (మనం న్యూస్):** ఈ రోజు దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ధీరావత్ నెహ్రూ నాయక్ Ex mptc గారి కి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ గారు నియామక పత్రం అందజేశారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, కళ్లే పల్లి సర్పంచ్ జనార్ధన్, మాజీ సర్పంచ్ లింగ నాయక్, OBC cell అధ్యక్షులు బత్తులశ్రీనివాస్, NSUI అధ్యక్షుడు దినేష్ నాయక్, టపస్ బాలు, తిరుపతిరావు, హుస్సేన్, శ్యామ్ పాల్గొన్నారు.

## పోలేపల్లి రాంనగర్ కాంగ్రెస్ పార్టీకి షాక్

**– కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన 50 వడ్డెర కుటుంబాలు**



**చింతపల్లి నవంబర్ 5(మనం న్యూస్):** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి సమక్షంలో చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. చేరిన వారిలో వడ్డెర కుటుంబలు నాయకులు బోసు శ్రీశైలం,శంకర్,విజేందర్,రవి,వెంకటయ్య,శ్రీశైలం, నాగులు,గండికోట మల్లేష్, యాదయ్య, దండుగుల జంగయ్య నాయకులు పార్టీ కండువా కాపీ పార్టీ లోకి ఆహ్వానిచారు ఈ కార్యక్రమంలో పోలేపల్లి రాంనగర్ బి అర్ ఎస్ నాయకులు పాలుగోన్నారు

# అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతున్న ప్రజలు

**– ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్**

**– ఆలేరులో గొంగిడి సునీత గెలుపు ఖాయం**

**యాదగిరిగుట్ట, నవంబర్ 5 (మనం న్యూస్)** ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జ్ బూడిద బిక్షమయ్యగౌడ్ ఎంతగానో కృషి చేస్తున్నారు. అందులో భాగంగా రాజపేట మండలంలో, బొమ్మలరామారం మండలాలలో ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని బీసీ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లే లక్ష్యంగా బూడిద బిక్షమయ్యగౌడ్ సమీకరణాలను వేగవంతం చేశారు. అందులో భాగంగా బొమ్మలరామారం మండలం ఎరుకల సంఘం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులను కార్యకర్తలు బీఆర్ఎస్



పార్టీలోకిలోకి ఆహ్వానించారు. టిఆర్ఎస్ యూవజన విబాగం సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట ఇస్తే దానికి కట్టుబడే వ్యక్తి అని ఎన్నికల్లో ఏ హామీ ఇచ్చినా దాన్ని అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే కాకుండా ప్రజలకు అవసరమైనటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను కూడా అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఉమ్మడి



నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని అన్నారు. ఏ సర్వే రిపోర్ట్ లు చూసుకున్న ప్రజల మనసులో ఉన్నటువంటి బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ముచ్చటగా మూడోసారి విజయం సాధించి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అవుతారని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి విజయం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పి మాటలను ప్రజలు నమ్మబోరని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మోసపోవద్దు

**– బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్న ప్రజలు**

**– గొంగిడి మహేందర్ రెడ్డి**

**ఆత్మకూర్(ఎం), నవంబర్ 5 (మనం న్యూస్):** ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో హైస్కూలు వద్ద నుండి పీఎస్ గార్డెన్ వరకు బిఆర్ఎస్ నేతలు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి ఆత్మకూరు మండల అన్ని గ్రామాల టిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డిసిసిబి చైర్మన్ గొంగడి మహేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మోస పోయి గోసపడ వద్దని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు పేద ప్రజలకు మేలు చేకూరుస్తాయని అన్నారు. కాంగ్రెస్ జూటా మాటలను నమ్మవద్దని ప్రజలకు తెలిపారు. తెలంగాణ జాతిపిత మన కేసీఆర్ అని అన్నారు.



ఆలేరులో ఎమ్మెల్యే సునీత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని గతంలో కాంగ్రెస్ పార్టీ ఆలేరులో ఎలాంటి అభివృద్ధి చేయలేదని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 9000 చెరువులను మిషన్ కాకతీయ ద్వారా ఆత్మకూరు మండలంలో 35 చెక్ డ్యాముల నిర్మాణం, 58 లక్షల సొంత ఖర్చుతో ఆలేరులోని డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. 24 గంటల కరెంటు, కెసిఆర్ కిట్టు, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, రైతు బీమా, రైతుబంధు, అనేక సంక్షేమ పథకాలతోప్రజల కష్టాలను తీరుస్తునదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించినం దుకు ఎమ్మెల్యే 5000 కోట్లతో ఆలేరు అభివృద్ధి చేశారని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఎంపీ ఆలేరులో ఒక్క లక్ష రూపాయల పని కూడా చేయలే ని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మురికి కాలువలో ఓటు వేసినట్లే అని, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సైనికుల పనిచేయాలని సునితమ్మ గెలుపుకు అందరూ కృషి చేయాలని, కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్, కవిత ఇంద్రారెడ్డి, కొప్పుల హరిదీప్‌రెడ్డి, పూర్ణచందర్ రాజ్, వెంకటయ్య, ఉప్పలయ్య, రమేష్, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

**– ఆరు గ్యారంటీ పథకాలతో పేద ప్రజలకు మేలు జరుగుతుంది...**

**ఆత్మకూర్ (ఎం), నవంబర్ 5 (మనం న్యూస్):** ఆరు గ్యారంటీ పథకాలతో పేద ప్రజలకు మేలు జరుగుతుంది అని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్లా ఐలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని రహీంఖాన్ పేట, పోతిరెడ్డిపల్లి, పల్లెపాడు, పారుపల్లి, మోదుబావి గూడెం, కప్రాయపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం, గ్రామాలలో ర్యాలీ నిర్వహించి గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదినర ఏళ్లలో పాలనలో ప్రజల బతుకులు అధ్వానంగా మారాయని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఎలాంటి మార్పు లేదని, అందుకే ప్రజలు కాంగ్రెస్ పాలనను కోరుకుంటున్నారని, తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణాన్ని తీర్చుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఆలేరు ప్రజలంతా మార్పును కోరుకుంటున్నారని ఈసారి ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. దళితులకు భూములు, ఇందిరమ్మ ఇండ్లు,



రైతులకు ఏకకాలంలో రుణమాఫీ, ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. ఎలాంటి అధికారంలో లేనప్పుడే తాను చేసిన అభివృద్ధిని ప్రజల గుర్తుపెట్టుకుని కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని రాబోయే ఎన్నికల్లో చేయి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం, జడ్పిటిసి నరేంద్ర గుప్తా, సర్పంచ్ నగేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దులు, బత్తిని ఉప్పలయ్య గౌడ్, పోతగాని మల్లేష్ యాదయ్య, కిరణ్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి నియోజకవర్గం సిపిఎం అభ్యర్థిగా కొండమడుగు నరసింహ

**భువనగిరి, నవంబర్ 5 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గం సిపిఎం అభ్యర్థిగా కొండమడుగు నరసింహ పేరును సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆదివారం ఉదయం ప్రకటించారు. భువనగిరి నియోజకవర్గం జనరల్ స్థానంలో ఎస్సి (మాదిగ) సామాజిక వర్గానికి, అందులో నిరుపేదకు సిపిఎం పూర్తి కాలం కార్యకర్తకు కేటాయించడం అరుదు. ముత్తిరెడ్డి గూడెంకి చెందిన కొండమడుగు నరసింహ ఇంటర్ చదువు తర్వాత పూర్తి కాలం సిపిఎం కార్యకర్తగా పనిచేస్తున్నారు.



**అతని రాజకీయ ప్రస్థానం:** 1988లో భువనగిరి పట్టణంలోని బీచ్ మహిళ హై స్కూల్ లో ఏడవ తరగతి ఉండగా ఎస్ఎఫ్ఐ సభ్యత్వం తీసుకున్నారు. 1990లో ఎస్ఎఫ్ఐ హాస్టల్ కమిటీ కార్యదర్శిగా 1991లో బీచ్ మహేష్ స్కూల్ ఎస్ఎఫ్ఐ కమిటీ కార్యదర్శి ఎన్నికయ్యారు. 1992 నుండి 94 వరకు ఎస్ఎఫ్ఐ లో వివిధ కమిటీలలో పని చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎస్ఎఫ్ఐ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. 1993 నుండి 95 వరకు ఉమ్మడి నల్గొండ జిల్లా కమిటీ సభ్యునిగా పనిచేశారు. 1996లో ప్రజానాట్యమండలిలో సభ్యత్వం తీసుకొని డివిజన్ కార్యదర్శిగా, 2000 సంవత్సరం నుండి 25 వరకు ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జిల్లా కేంద్రంలో పనిచేశారు. 2005 నుండి 16 వరకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం లో చేరి అధ్యక్ష కార్యదర్శులుగా పని చేశారు. 2013 నుండి 16 వరకు దళిత పోషణ్ ముక్తి మంచి జాతీయ కమిటీ సభ్యులుగా పని చేశారు. 2016 నుండి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ చేస్తున్నారు. 1992లో సిపిఎం సభ్యునిగా అభ్యర్థులను తీసుకొని 2004లో ఉమ్మడి నల్గొండ జిల్లా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికైనారు. 2017లో ఉమ్మడి నల్గొండ జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా, 2018లో రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికైనారు. సిపిఎం 1996 నుండి నేటి వరకు సిపిఎం పూర్తి కాలం కార్యకర్తగా పనిచేస్తు ఉన్నారు.

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ క్యాంపెయినింగ్ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కె.ఎల్.ఎన్ ప్రసాద్‌కు ఘన సన్మానం

**కోదాడ,నవంబర్ 05 మనం న్యూస్:** టిపిసిసి క్యాంపెనింగ్ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ గా నూతనంగా నియమింపబడ్డ కోదాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ న్యాయవాది కేఎల్ఎన్ ప్రసాద్ ను కోదాడ నియోజకవర్గ కౌండిన్య గౌడ సంఘం ప్రతినిధులు మరియు కేఎల్ఎన్ యువసేన మిత్ర మండలి సభ్యులు గజమాలతో శాలువాలతో పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేఎల్ఎన్ ప్రసాద్ ప్రజా సంక్షేమం కోసం ఎల్లప్పుడు పాటు పడతారని ఎల్లప్పుడూ ప్రజల్లో ఉండి ప్రజల అభివృద్ధి ఆకాంక్షిస్తారని కొనియాడారు. వీరి నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియమించిన క్యాంపెనింగ్ కమిటీ ఛైర్మన్ మధు యస్కి గౌడ్,నల్గొండ పార్లమెంటు సభ్యులు ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ మాజీ శాసన సభ్యురాలు ఎన్ పద్మావతి రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కేఎల్ఎన్ ప్రసాద్ కౌండిన్య గౌడ సంఘం ద్వారా గౌడ్లకు చేసిన మేలు అమోఘమని తెలిపారు.కేఎల్ఎన్ యువసేన మిత్రమండలి ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని వారు కొనియాడారు.



కౌండిన్యగౌడ సంఘం నియోజకవర్గ ప్రతినిధులు సంపేట నరేష్ గౌడ్,మొక్క రమేష్ గౌడ్, కారింగుల అరవింద్ గౌడ్,పోలంపల్లి వీరేందర్ గౌడ్, మట్టపల్లి సాలయ్య గౌడ్,కాసాని వీరబాబు గౌడ్,దేశ గాని సాంబయ్య గౌడ్,గుండగాని పాపారావు గౌడ్,సోమగాని వీర వెంకట్ గౌడ్, బాలబోయిన కొండలుగౌడ్,బాలబోయిన వీరబాబు గౌడ్, ఎరగాని లింగయ్యగౌడ్, సోమ గాని రవి, మొలుగూరి ఉపేందర్, భూసరాజు కార్తీక్, పొనుగోటి శివ,మహిళా ప్రతినిధులు బొడ్డుపల్లి సుమలత, చెరుకుపల్లి శోభ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం



**మునుగోడు నవంబర్ 05(మనం న్యూస్)** మునుగోడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఆదివారం రోజున కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ ఎన్నికల్లో మునుగోడు గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తానని అన్నారు 6 గ్యారంటీలను ప్రతీ ఒక్క కార్యకర్త ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కార్యకర్తలు పార్టీ కోసం కృషి చేయాలని కోరారు వివిధ మండలాల నుండి గ్రామాల నుండి కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని చెప్పారు కుటుంబ పాలన గద్ద దించడమే తన లక్ష్యమని అన్నారు. ఎన్నికల్లో అర్జునుడి పాత్ర పోషిస్తా నా యొక్క రాజీనామా తో నియోజకవర్గంలో అభివృద్ధి జరిగింది అని అన్నారు. మునుగోడు గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేయడం కోసం అందరం కలిసికట్టుగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, పాల్వాయి స్రవంతి, పున్నా కైలాస్ నేత, నేర్ల, తాడూరి వెంకటరెడ్డి, నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, సురేందర్, మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, జాల వెంకటేశ్వర్లు, పాల్వాయి చెన్నారెడ్డి, తాటికొండ సైదులు, నరసింహారెడ్డి, మేకల ప్రమోద్ రెడ్డి, అన్వర్, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు, వివిధ గ్రామాల సర్పంచులు మండల నాయకులు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రధానకార్యదర్శిగా నీరుకంటి నారాయణ నియామకం

**అడవిదేవులపల్లి, నవంబర్ 5, (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ నందు మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నీరుకంటి నారాయణకు మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు ఆదివారం నాడు నియామక



పత్రం అందజేసినారు.డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ఆదేశానుసారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి అనుమతితో నియమించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా మీరు కొంటు నారాయణ మాట్లాడుతూ నా నియమకానికి సహకరించిన మాజీ సీఎల్పీ నాయకులు కుందూరు జానారెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, పిసిసి సెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, మున్సిప ల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డిలకు కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

## చల్లమళ్ళని కలిసిన బిజెపి నాయకులు

**మర్రిగూడ, మనం న్యూస్ (నవంబర్ 05):** బీజేపీ నాయకులు చల్లమళ్ళ కృష్ణారెడ్డిని దామెరా లోని క్యాంప్ ఆఫీస్‌లో శివన్నగూడ బీజేపీ నాయకులు మర్యాద పూర్వకం కలిసి, ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడులో బీజేపీ జెండా



ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీ గెలుపు కోసం సైనికుల్లా పని చేస్తామని,గడప గడప కు బీజేపీ కేంద్ర పథకాల గురించి వివరించి గెలుపు కోసం కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాటం మహేష్ గౌడ్,పూల సతీష్,నున్నగోపుల మహేష్ యాదవ్, చిట్యాల సుధాకర్ రెడ్డి,నందికంటి శేఖర్ రెడ్డి మన్నె రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడికి ఘన నివాళి..!

**మిర్యాలగూడ నవంబర్ 05 (మనం న్యూస్) :** మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురంకు (గీతా మందిర్) చెందిన జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ముడుంబై రామానుజా ర్యులు(74) అనారోగ్యంతో మృతి చెందారు. లయన్ క్లబ్ మాజీ గవర్నర్



స్థాయిలో మరో వైపు టీచర్ గా పలు సామాజిక సేవలు అందిస్తూ గుర్తింపు పొందారు. కాగా వీరి బాల్య మిత్రులైన మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, బంజార ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు దశరథ నాయక్ వారి భౌతిక కాయం వద్దకు చేరుకుని నివాళు లర్పించారు. ఆయన ఫ్యామిలీకి అండగా ఉంటామని భరోసా ఇచ్చి ధైర్యం చెప్పారు.

## బిజెపిలో చేరిన మండల నాయకులు

**మునుగోడు నవంబర్ 05(మనం న్యూస్):** మునుగోడు మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో జాయిన్ అయ్యారు వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు నాగరాజు గౌడ్, మేక ప్రదీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మా సమస్యలు పరిష్కరించలేని రాజకీయ నాయకులకు మా ఓటు అడిగే అర్హత లేదు



**మనం మోత్కూర్ :** ఎన్నో ఏళ్లుగా మా సమస్యలు పరిష్కరించాలని కోరిన మా సమస్యలు పరిష్కరించలేని వారికి మా ఓటు అడిగే అర్హత లేదు అని ఓ ఓటర్ వినూత్నంగా నిరసన తెలిపారు ఈ సందర్భంగా మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన నల్ల సంపత్ ఇంటి ఎదుటకి కాల్వ లేకపోవడంతో పైనుంచి వచ్చే మురుగు నీరు ఇంటి ముందర నిలవడం తో మా ఇంటి ఇల్లుపాది రోగాల బారిన పడ్డామని మురికి కాల్వలు నిర్మించకపోవడంతో ఇంటి చుట్టుపక్కల మురుగునీరు చేరడంతో దోమలు ఈగలు పందులు సంచారం చేస్తున్నాయని దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని నిరంతరం రోగాల బారిన పడుతున్నామని ఆర్థికంగా నష్టపోతున్నామని మా సమస్యలు పరిష్కరించాలని మురికి కాలువలు నిర్మించాలని ఎన్నోసార్లు అధికారులను, నాయకులను కోరిన ఎవరు కూడా స్పందించలేదని ఈరోజు ఓటు అడగడానికి మా ఇంటి ముందుకు వస్తున్నారని మా సమస్యలు పట్టించుకోలేని రాజకీయ నాయకులకు. మమ్మల్ని ఓటు అడిగి అర్హత లేదని అన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించిన పైళ్ళ మన్విత రెడ్డి



**భువనగిరి, నవంబర్ 5 (మనం న్యూస్):** శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఆదివారం భువనగిరి మండలం కూనూర్ గ్రామంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పైళ్ళ శేఖర్‌రెడ్డి తనయురాలు పైళ్ల మన్విత రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంకర్ల మురళి, మూలే నాగేంద్ర బాబు, మహేష్, ఎంపీపీ నరాల నిర్మల, మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, నీల ఓంప్రకాష్, మాజీ సింగిల్విండో చైర్మన్ బల్గూరు మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్, జెక్క రాఘవేందర్, రకెల శ్రీనివాస్, కేశవపట్నం రమేష్, కంకల మహేష్ పాల్గొన్నారు.

## వాకిటి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన యువజన నాయకులు

**బీబీనగర్: నవంబర్5, (మనం న్యూస్) :** మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన బీజేపీ తదితర పార్టీలకు చెందిన 20 మంది యువజన నాయకులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వాకిటి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పైళ్ల గెలుపుకై తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. చేరిన వారిలో వాకిటి అనిల్ రెడ్డి, దొమిటెక మహేష్, వస్పరి నవీన్, మిర్ల సాయికృష్ణ, కడెం అనిల్, గొరిగె శివ, నర్రె శ్రీధర్, కడెం వంశీ, గొరిగె బన్నీ, దొడ్డి అక్షయ్, భరత్, శివ, మనోజ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర ఐలయ్య, బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి పంజల రమేష్ గౌడ్, మీసాల రాములు , బీఆర్ఎస్వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కడెం కిరణ్ కుమార్, పార్టీ గ్రామశాఖ యువజన విభాగం అధ్యక్షుడు కడెం విక్రమ్, నాయకులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

**యాదగిరిగుట్ట, నవంబర్ 5 (మనం న్యూస్)** నవంబర్ 11 న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరుగు మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం యాదగిరిగుట్ట పట్టణం అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రం ఆవిష్కరించారు. అనంతరంఎమ్మార్పీఎస్ జాతీయ పొలిటి బ్యూరో సభ్యులు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ SCలలో ఉండే 59 ఉపకులాలకు విద్య, ఉద్యోగ, సంక్షేమ, రాజకీయ రంగాలలో జనాభా తమాషా ప్రకారం సమాన వాటా పంపిణీ జరగాలంటే SC వర్గీకరణ తప్పనిసరి చేయాలి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బూడిద జానీ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ సుంచు ప్రేమ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు ఆకారపు లక్ష్మి నారాయణ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గోపి నాగరాజు మాదిగ,బూడిద సింహాద్రి మాదిగ, జంగా మచ్చి మాదిగ , బూడిద మధు మాదిగ, ఓగ్గు ఆకాష్ మాదిగ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే బ్రాహ్మణులకు గుర్తింపు

- మొట్టమొదటి సారిగా బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ దే
- విదేశీ విద్యకు సహకారం అందించింది బిఆర్‌యస్ ప్రభుత్వంలోనే
- దీప,ధూప నైవేద్యం కింద వేతనాలు మంజూరు చేసింది ముఖ్యమంత్రి కేసీఆర్
- నల్లగొండలో వేదపాఠశాల నెలకొల్పాం
- బ్రాహ్మణ అపర కర్మశాలకు స్థలం కేటాయించాము
- దివంగత మాజీ ప్రధాని పి వి ని స్మరించుకుంది ఈ ప్రభుత్వంలోనే
- హ్యాట్రిక్ సాధనలో బ్రాహ్మణుల ఆశీర్వాదాలు ఉండాలి
- నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి
- పాల్గొన్న ఉద్యమ నాయకుడు చకిలం అనిల్ కుమార్



**నల్గొండ, 05 నవంబర్ (మనం ప్రతినిధి):** ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే బ్రాహ్మణులకు సముచిత గౌరవం లభించిందని నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పేర్కొన్నారు. యావత్ భారత దేశంలో మొట్టమొదటి సారిగా బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని ఆయన కొనియాడారు. ఆదివారం మధ్యాహ్నం నల్లగొండ పట్టణంలోనీ చిన వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేలానానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పేద బ్రాహ్మణుల విదేశీ విద్యకు మొట్టమొదటి సారిగా 20 లక్షల ఆర్థిక సహాయం అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని ఆయన కొనియాడారు. చరిత్రలోనే ముందెన్నడూ లేని రీతిలో దేవాలయాలలో అర్చకులకు దీప దూప నైవేద్యం కింద వేత నాలు అందిస్తున్న చరిత్ర బిఆర్ యస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. నల్లగొండలో బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి చెయ్యడంలో తాను ఎప్పుడూ ముందున్నాన్నారు. వేద పాఠశాల ఏర్పాటు,బ్రాహ్మణ అపర కర్మశాల ఏర్పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన సహకారంతో తన హయాంలోనే జరిగిందని ఆయన చెప్పారు. అంతెందుకు కాంగ్రెస్ పార్టీ వాడుకొని వదిలేసిన ఆర్థిక సంస్కరణల సృష్టికర్త దివంగత తొలి తెలుగు మాజీ ప్రధాని పి.వి నరసింహా రావు ను తెలంగాణా సమాజం ఎల్ల వేళలా గుర్తుంచుకునేలా ఆయన శత జయంతి ఉత్సవాలను సంవత్సరం పొడవునా అధికారికంగా నిర్వహించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. అటువంటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలోనీ బి ఆర్ యస్ పార్టీని ఆశీర్వాదించి హ్యాట్రిక్ సాధించ బోతున్న ప్రభుత్వంలో మీ భాగస్వామ్యం ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చకిలం అనిల్ కుమార్ మాట్లాడుతూ యావత్ తెలంగాణా సమాజం ముఖ్యమంత్రి కేసీఆర్ వెనుక నిలబడాల్సిన ఆవశ్యకత ను వివరించారు. బొల్లా వేణుగోపాల్ రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో.. చకిలం వేణుగోపాల్ రావు, పులిజాల యాదగిరి రావు రంగ రాజు శ్రీనివాసరావు ఆకల శ్రీనివాస్ పణి ఆచార్య హరి శర్మ యాదగిరాచార్యులు శఠగోపాలచారి, సిరి ప్రగడ శ్రీనివాస శర్మ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసమే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ స్కీంలు

- బిఆర్ఎస్ మోసపూరిత హామీలను నమ్మొద్దు
- నల్లగొండను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా
- కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- పట్టణంలోని వార్డులలో విస్తృత ప్రచారం
- ఘనంగా స్వాగతం పలికిన కాలనీల ప్రజలు



**నల్లగొండ నవంబర్ 5(మనం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజల సంక్షేమం కోసం ఆరు గ్యారెంటీ స్కీంలను కచ్చితంగా అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్, నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం నల్గొండ పట్టణంలోని 47, 45, 43 వార్డులలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్గొండ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడరు బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు ఆమేర్, ఆయేషా ఫర్విన్ ఖలీల్‌తో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. వార్డులోని పలు కాలనీలలో కోలాటాలు, డప్పుచప్పులతో కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. గడపగడపకు వెళ్లి ఈ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోమటిరెడ్డి అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ మోసపూరిత హామీలతో పాలన సాగించిందే తప్ప నలగొండను ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. నల్లగొండలో డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వకుండా పేద ప్రజలను వంచనకు గురి చేసిందని ఆరోపించారు. గత ఎన్నికల ముందు నల్లగొండను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానన్న సీఎం కేసీఆర్ కు ఎవరు అడ్డుపడ్డారని, ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ మరోసారి నల్లగొండ ప్రజలను మోసం చేయడానికి వస్తాడని, అతని మోసపూరిత మాటలు ఎవరు నమ్మవద్దని కోరారు. నియోజకవర్గంలోని రోడ్డు అధ్వానంగా మారాయని, గుంటలు పడిన చోట కనీసం మట్టి కూడా పోయలేదని విమర్శించారు. నల్లగొండ నియోజకవర్గంలో గతంలో తాను చేసిన అభివృద్దే తప్ప ప్రస్తుతం ఎమ్మెల్యే చేసింది ఏమి లేదని ఎద్దేవా చేశారు. జండుబాం పెట్టుకొని ఏడవడం తనకు రాదని ,పేద ప్రజల కన్నీళ్లు తుడుస్తానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్లు డబ్బులు తీసుకుని పార్టీ మారారని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పార్టీ మారిన ఏ ఒక్క కౌన్సిలర్ డబ్బులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. వారంతా ఎమ్మెల్యే వ్యవహార శైలి నచ్చక నల్లగొండ అభివృద్ధి కోసం నాతో కలిసి పని చేయడానికి వచ్చారని పేర్కొన్నారు. తనకు రాజకీయ జన్మనిచ్చిన నల్లగొండ నియోజకవర్గంను తాను ఎన్నటికీ మర్చిపోనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాను ఏ స్థాయిలో ఉన్న వారానికి మూడు రోజులు ఇక్కడే ఉండి నల్గొండ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తానని అన్నారు. పేద ప్రజలకు, వారి పిల్లల చదువులకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని స్పష్టం చేశారు. పార్టీల కచ్చితంగా అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ కుటుంబం తప్ప పేద ప్రజలు ఎవరూ బాగుపడలేదన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కౌన్సిలర్లు కేసాని వేణుగోపాల్ రెడ్డి, భాస్కర్, సమద్, ఫసహత్ బాబా, కాంగ్రెస్ నాయకు లు మునస ప్రసన్న, బంగినపల్లి రవి, మునస నాగరాజు, నర్సింగ్ నవీన్, మునాస వినయ్, వంగాల అనిల్ రెడ్డి, మహమ్మద్ రఫీ, వహీద్, వాజిద్, కొత్తపల్లి గణేష్ ,దాసరి రవి ,కిరణ్, ఇబ్రహీం, ఇంతియాజ్ హుస్సేన్,పహీం, పాశం నరేష్ రెడ్డి,ఏడుదొడ్ల వెంకటరామిరెడ్డి సూరెడ్డి సరస్వతి,పాదం అనిల్,జయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.